విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 31 మే 2025 — 8 పేజీలు

తిరుమల భద్రతపై డీజీపీ,టీటీడీఈఓ సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతను ఏ విధంగా మరింత బలోపేతం చేయాలన్న అంశం పై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరిష్ కుమార్ గుప్తా, టీటీడీ ఈవో జె. శ్యామల రావు సమక్షంలోశు క్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నత స్థాయి భద్రత సమావేశంజరిగింది. ఈ సమావేశం

2

ముందుగా రుతుపవనాలు



- జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ :

నైరుతి రుతుపవనాలు వారం ముందుగానే ప్రవేశించిన నేపథ్యంలో విరివిగా వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని జిల్లా యంత్రాంగం అప్రమత్తముగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులుతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని శాఖల జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసి జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.

2లో

కార్మిక పోరాటాలకు పదును పెట్టండి

- జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- మిలిటెంట్ పోరాటాలకు శ్రీకారం చుట్టాలి
- పి.హరినాథ రెడ్డి పిలుపు

వార్త 2వ పేజీలో

నష్టాల బాటలో..

క్యాబేజీ రైతులు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం బైరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన మిట్టపల్లి గ్రామవాసి మోహన్ ఒక ఎకరా క్యాబేజీ పంటను పండించడం జరిగినది. ఈ పంటకు లక్ష రూపాయలు వరకు పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందని వర్షం వలన పంట మొత్తం పాడైందని ధరలు లేని కారణంగా పెట్టుబడి పెట్టిన మొత్తం వృధా అయిందని, ఏ పంట పండించిన లాభాలు రావట్లేదని నష్టాలే వస్తున్నాయని కొన్ని సమయాల్లో వ్యవసాయం మానేసి కూలి పనులకు వెళ్దాం అనిపిస్తుందని రైతు ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఈ మండలంలో అనేక మంది

2లో

డ్రగ్స్ నియంత్రణకు..

అవగాహనే మార్గం

- ప్రతి విద్యా సంస్థలో ఈగల్ క్లబ్ ఏర్పాటు
- టోల్‌ఫ్రీ నంబర్ 1972 కు ఫిర్యాదు చేయాలి
- మాదక ద్రవ్యాల నిషేధం పోస్టర్లు విడుదల

2లో

ఈతకు వెళ్లి

ఇద్దరు చిన్నారులు మృతి

- వార్త 2లో

కాలువలో..

గర్భస్థ శిశువుల మృతదేహాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ ప్రాంతంలోని ఓ మురికి కాలువలో ఇద్దరు గర్భస్థ శిశు మృతదేహాలు ఉండటాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించారు. స్థానికుల వివరాలు మేరకు శిశువుల మృతదే హాలను బట్టి నెలలు పూర్తిగా నిండక మునుపే పుట్టి మృతిచెంది ఉండవచ్చునని కొందరు భావిస్తున్నారు.

2లో

ముందుగా రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరాలలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి మరింత సమగ్రంగా, పటిష్టంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) ప్రకారం కార్యాచరణను రూపొందించుకొని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ఫోన్ నంబర్లను, టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చెరువు, కాలువ గట్లను సమన్వయంతో ఉమ్మడిగా తనిఖీ చేసి, వాటి స్థితిగతులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ వారు అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అప్రమత్తంగా ఉంటూ కావలసిన వైద్య పరికరాలను మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్, అగ్నిమాపక శాఖ, జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ, రెవెన్యూ గ్రామ పంచాయతీ ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది వర్షాకాల నేపథ్యంలో నదీ పరివాహక గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కాజ్‌వేలు రోడ్లపైకి వరద నీరు వచ్చే ప్రాంతాల్లో వాహనాలకు ఆ సమయంలో అనుమతి ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇరిగేషన్, విద్యుత్ (ఏపీఈపీడీసీఎల్), రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గత ఏడాది రోడ్డు పైకి వరద నీరు వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం రుతుపవనాలు రానున్న సందర్భంగా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని , జిల్లా ప్రజల రక్షణే తమ ముఖ్య బాధ్యతగా భావిస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వైపు వర్ష కాలం వస్తున్నది మంచి విషయమే అయినప్పటికీ, దాని వలన వచ్చే ఉరుములు, మెరుపులు వలన ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. అలాగే పశువులకు కూడా అలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్నవారికి వర్షాలు ఎక్కువగా రానున్నరీత్యా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ఆహార పదార్థాలు, త్రాగు నీరు, మౌలిక సదుపాయాలను సంబందిత అధికారులు కల్పించాలని ఆదేశించారు. వర్షాలు రానున్న నేపధ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు, మండల స్థాయిలో తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, గ్రామ స్థాయిలో పంచాయతీ అధికారులు ఎలాంటి విపత్తులు జరగకుండా పూర్తి బాద్యత తీసుకోవాలన్నారు. వర్షా కాలంలో పాఠశాలలు ప్రారంభవుతున్న సందర్భంగా పాత బడిన సంక్షేమ వసతి గృహాలలో వున్నా మరమ్మతులను అన్నిటిని పూర్తి చేసిన తరువాత పిల్లలను అందులో ఉండేటట్లు చూడాలని సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓలు, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట తిరుపతి, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, రాంమోహన్, తిరుపతి డిఎస్పి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ లు, డిపిఓ సుశీలాదేవి, జెడ్పీ డిప్యూటీ సీఈవో, డిఎంహెచ్ఓ, సీపీఓ, ఇరిగేషన్, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు, ఎస్సీ బీసీ ఎస్టీ ఐసిడిఎస్ వెల్ఫేర్ అధికారులు, ఫైర్, మత్స్యశాఖ, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబందిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్యాబేజీ రైతులు

(మొదటి పేజీ తరువాయి) రైతులు క్యాబేజీ పంటను పండించడం జరిగినది కొందరికి వర్షం మూలాన పంట దెబ్బతినింది, ఇంకొంతమందికి ధరలు రాక అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు సరైన సమయంలో అధిక లాభాలు వచ్చే పంటలను పండించే విధంగా సంసిద్ధం చేయవలసి ఉండగా ఇప్పటివరకు ఎవరు కూడా రైతుల వద్దకు వెళ్లలేదని, నష్టపరిహారం గురించి కూడా వినడానికి ఎవరు అందుబాటులో లేరని, ఈ సందర్భంగా పలువురు రైతులు తెలియజేస్తున్నారు . వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి రైతుల కష్టనష్టాల్లో పాలుపంచుకొని రైతులకు రావలసిన నష్టపరహారాన్ని ఇప్పించవలసిందిగా వారు వేడుకుంటున్నారు.

తిరుమల భద్రతపై డీజీపీ,టీటీడీఈఓ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) ప్రారంభంలో ముందుగా తిరుపతి ఎస్పీ మరియు టీటీడీ ఇన్ ఛార్జ్ సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హోంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలని సూచించారు.అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా ఆయన చర్చించారు.అనంతరం టీటీడీ ఈవో జె.శ్యామల రావు మాట్లాడుతూ, భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతా సమీక్ష నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ సుధాకర్ రెడ్డి, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ మహేష్ చంద్ర లద్దా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్ డబ్ల్యూ ఎస్పీఆరిఫ్ హఫీజ్,డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, అలాగే వివిధ భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ నిఘా మరియు భద్రత అధికారులు, వివిధ విభాగాలటీటీడీ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కార్మిక పోరాటాలకు పదును పెట్టండి

విశాలాంధ్ర-తిరుపతి: బైరాగి పట్టెడలోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాద్ రెడ్డి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలుపరుస్తున్నారని బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు పరచి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతారని ఎనిమిది గంటల పని విధానాన్ని వదులుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని. కార్మిక శాఖను నిర్వీర్యం చేసి కార్మిక చట్టాలు అమలు కాకుండా చూస్తున్నారని దీనికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా జూలై 9 వ తారీఖున జరిగే భారత దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడం కోసం ఏఐటియుసి అగ్ర భాగాన నిలవాలని కార్మిక వర్గాన్ని సమీకరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల మిలిటెంట్ పోరాటాలకు శ్రీకారం చుట్టాలని అందులో ఏఐటీయూసీ అగ్ర భాగాన ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారని కనీస వేతనాలు ఇవ్వకుండా ఇస్తున్న అరాకురా వేతనాలకు సైతం పంగనామాలు పెడుతున్నారని మధ్యాహ్నం భోజనం కార్మికులకు మూడు వేల రూపాయలు పాఠశాలల్లో పనిచేసే ఆయాలకు స్వీపర్స్ కు వాచ్మెన్ లకు ఆరువేల రూపాయలు ఆశ వర్కర్లకు పదివేల రూపాయలు గ్రామపంచాయతీ కార్మికులకు 10,000 స్వచ్ఛభారత్ కార్మికులకు 6000 అంగన్వాడీ కార్మికులకు జీతాలు పెంచుతామన్న హామీ ఎటు పోయిందని అరా కొర జీతాలతో ఎలా బ్రతకాలని ఇంటి అద్దెలు ఎలా కట్టాలని పెట్రోల్ డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గించేస్తామంటూ వాగ్దానాలు చేసిన నేతలు ఇప్పుడు ఏమయ్యారని మహిళలకు ఆసరా పథకాలు ఏమయ్యాయని ఉచిత బస్సు ఏమైందని విద్యా దీవెన - వసతి దీవెన ఎటు పోయిందని. మరీ ముఖ్యంగా ఇళ్ల స్థలాలు ఇండ్ల పట్టాలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల రుణాలు ఇచ్చిన మాటకు పంగనామాలు పెట్టి వాగ్దానాల అమలకు కనీసం బడ్జెట్లో నిధులు కేటాయించకుండా ప్రజలను తప్పు దారి పట్టిస్తూ నంగ నాచి మాటలతో కాలం గడుపుతున్నారని దీనికి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ జూన్ 2వ తారీఖున అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని అర్బన్ ప్రాంతంలో నివసిస్తున్న ఇల్లు లేని పేదలకు రెండు సెంట్లు భూమి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఇండ్లు లేని పేదలకు మూడు సెంట్లు భూమిని కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు రుణ సదుపాయం కల్పించాలని సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాల లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి,రాధాకృష్ణ ,జిల్లా ఆఫీస్ బేరర్స్ రామచంద్రయ్య, ఎన్.డి.రవి, శ్రీరాములు, సిహెచ్ శివకుమార్ ,వైఎస్ మనీ, గోవిందస్వామి, కే వై రాజా, ఎం.శివ, నారాయణ, ఉదయ్ కుమార్ ,చాముండేశ్వరి ,జాన్. తదితరులు పాల్గొన్నారు.

అవగాహనే మార్గం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు, ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా ఎస్ పి. హర్షవర్ధన్ రాజు సంయుక్తంగా స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి నార్కోటిక్స్ కంట్రోల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించి మాదక ద్రావ్యాలు, డ్రగ్స్ వినియోగంవల్ల కలిగే దుష్ఫలితాలను యువతకు పెద్ద ఎత్తున వివరించడమే కాకుండా, జిల్లాలో పూర్తిస్థాయి నియంత్రణకు కట్టుధిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో డ్రగ్స్‌ను పూర్తి స్థాయిలో నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతీ విద్యాసంస్థలో అవగాహనా కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. త్వరితగతిన అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పాఠశాల, కళాశాలలో డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా డీ అడిక్షన్ సెంటర్‌ను పూర్తి స్థాయిలో వసతులు కల్పించి, వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. సంకల్పం గోడ పత్రికలను పెద్ద ఎత్తున ప్రచురించి, విస్తృత స్థాయిలో పంపిణీ చేయాలని, మహిళా సంఘాలకు సైతం పంపిణీ చేయాలని సూచించారు. ఔషధ నియంత్రాణాధికారులు సంయుక్తంగా మందుల షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం, రవాణాపై నిఘాను పెంచి, అరికట్టేందుకు మరింత సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు చేసేందుకు ఏర్పాటు చేసిన 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లకు సైతం మాదక ద్రవ్యాలు,గంజాయిపై అవగాహన కల్పించి, దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతోనే పూర్తి స్థాయిలో డ్రగ్స్‌ను అరికట్టవచ్చునని ఎస్‌పి తెలిపారు. అనంతరం మాదక ద్రావ్యాల నిషేధం పై పోస్టర్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి, డిఆర్‌ఓ, ఆర్డిఓలు విడుదల చేసారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్డిఓలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ బాలకృష్ణ నాయక్, డిఈఓ కుమార్, ఆర్టిఓ మురళీమెహన్, డిసిహెచ్‌ఎస్ ఆనందమూర్తి, ఆర్టిసి ట్రాఫిక్ మేనేజర్ రామచంద్ర నాయుడు, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ వాసుదేవ చౌదరి, రుయా హాస్పిటల్ సూపరింటిండెంట్. డా. రాధా, డ్రగ్స్ అధికారి, సంబంధిత జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు చిన్నారులు మృతి

విశాలాంధ్ర - చిత్తూరు: ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం యాదమరి మండలంలో చోటు చేసుకుంది. ఇద్దరు చిన్నా రులు వేసవి సెలవులు నేపథ్యంలో బంధువుల ఇంటికి వచ్చి ఆడుకుంటూ ఈత కోసం వెళ్లి చెరువులో మునిగిపోయారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. చిత్తూరు మండలం తుమ్మెద పాలెం గ్రామానికి చెందిన సిద్దు (11), సామిరెడ్డిపల్లి చెందిన అవినాష్ (13) లు వేసవి సెలవులు నేపథ్యంలో కినాటంపల్లి సమీపంలోని కోయ్యూరు గ్రామానికి బంధువుల ఇళ్లకు వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం వీరు ఆడుకుంటూ గ్రామ సమీపంలోని కొత్తచెరువు కుంట వద్దకు వెళ్లి సరదాగా చెరువులోకి దిగారు, ఈ క్రమంలో చెరువులో పెద్ద గుంత ఉండడంతో అందులో పడిపోయి మునిగిపోయారు. వీరికి ఈత రాకపోవడంతో మృతి చెందారు. చెరువుగట్టుపై వీరి బట్టలు ఉండడంతో గ్రామస్తులు గుర్తించి మృతదేహా లను వెలికి తీశారు. సెలవుల్లో వచ్చిన చిన్నారులు చెరువుల పడి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. యాదమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శిశువుల మృతదేహాలు

(మొదటి పేజీ తరువాయి) మరికొందరు ఎవరికైనా అబార్షన్ కావ డంతో కవల పిల్లలు పుట్టి మృతిచెంది వుండవచ్చునని భావిస్తున్నారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో మురికి కాలువలో మృతిచెందిన శిశువుల దేహాలను తెచ్చి పడవేసి ఉంటారని చర్చించుకుంట న్నారు. స్థానికులు ఈ మృతశిశు దేహాలను కాలువలో నుంచి బయటకు తీసి పూడ్చిపెట్టారు. ఈ విషయమై ఒకటో పట్టణ పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఈ సంఘటనపై విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మురుగు కాలువల్లో చెత్త లేకుండా తొలగించండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర -తిరుపతి : మురుగు కాలువల్లో ఎక్కడా చేతలేకుండా తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలో ఎన్.జీ.ఓ కాలనీ, కపిలతీర్థం రోడ్డు, ప్రకాశం పార్క్ రోడ్డు, కె.టి.రోడ్డు తదితర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఉండడంతో సిబ్బందిని మందలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉదయాన్నే ప్రధాన రహదారుల్లో ముందుగా చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. త్వరలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కాబట్టి మురుగునీటి కాలువల్లో ఎక్కడా చెత్త లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఇండ్లలోని చెత్తను తమ కాలువల్లో వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే సిబ్బందికి అందజేయాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ డి.ఈ. వెంకట ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య , తదితరులు ఉన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని చదల గ్రామంలో జనసేన నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజవర్గ జనసేన నాయకులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొని సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఆయన స్వయంగా సభ్యత్వ నమోదు కార్డులను శుక్రవారం రోజున పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన పార్టీ జాతీయ రాజకీయాల్లో తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తమ ఆధిపత్యాన్ని జాతీయ రాజకీయాల్లో చూపడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు కావడానికి క్రియాశీలకంగా ఉంటుందన్నారు అలాంటి జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు రావడం జరుగుతుందన్నారు అంతేగాక ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి అందుతుందన్నారు సభ్యత్వం తీసుకోవడమే కాకుండా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది నేను సైతం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల నడుమ అడుగుజాడల్లో నడుస్తూ జనసేన పార్టీని రాష్ట్రంలోనే మొట్టమొదట స్థానంలో నిలపడం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి నాయకులు శివకుమార్ రెడ్డి గాజుల నరేష్ చైతన్య రాయల్ పాములరి నరేంద్ర రెడ్డి నారాయణరెడ్డి చరణ్ హరి నాయక్ బాలాజీ నాయక్ నాగభూషణం జావేద్ నందు చంద్ర సుబ్బు హరి నారాయణ రఘు ప్రసాద్ రామకృష్ణ కుమార్ నాగరాజు నాయక్ బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్న వారు మాత్రమే పనిచేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఉపాధి హామీ గ్రామీణ పథకంలో జాబ్ కార్డు కలిగిన వారు మాత్రమే పనులు చేయాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ కూలీలను కోరారు మండలంలోని పార్లపల్లి గ్రామంలో శనివారం శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, తది తర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకు న్నారు. ఉపాధి హామీ కూలీలను పనుల ఎండ తీవ్రతకు గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. పనులులేని కూలీలకు ఉపాధి హామీ పనులుతోనే జీవనాధారం పొందవచ్చును అన్నారు.గ్రామాల్లో చేపడు తున్న ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ కూలీలకు పని కల్పించే విధంగా ప్రదేశంలో రెండు సార్లు ఫొటోలు తీసినప్పుడే వారికి డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు. ఎండలు పెరిగిపోవడంతో రైతులు ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ మే వెంట ఏపిఓ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్ అరెస్ట్

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు శుక్రవారం 10 గంటల సమయంలో ఒడిషా రాష్ట్రం భద్రక్ జిల్లాకు చెందిన అశోక్ దాస్ అనే వ్యక్తి గంజాయిను తన వద్ద ఉంచుకొని గొల్లమడుగు చెక్‌పోస్ట్ సమీపంలో ఉన్నట్లు గుర్తించబడింది. వెంటనే ఈ సమాచారం గుడిపాల తహసీల్దార్ జయంతికి తెలియ జేయగా, ఆమె తన సిబ్బందితో పాటు, పోలీస్ అధికారులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ జరిపిన పోలీసులు అతడు గత ఆరు నెలలుగా గాజులపల్లి సమీపంలోని సాంబా గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్టు వెల్లడించారు. స్వగ్రామమైన భద్రక్ జిల్లాకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో అక్కడ నుంచి 1 కిలో 200 గ్రాముల గంజాయిని రూ.3000/-కు కొనుగోలు చేశానని, అదే గంజాయిని ఇక్కడ రూ.20,000 నుంచి రూ.30,000 వరకు విక్రయించాలని ఉద్దేశించానని గుడిపాల మండలంలో పలు ఫ్యాక్టరీ కూలీలకు మరియు విద్యార్థులను టార్గెట్ దిశగా గత కొంతకాలంగా విక్రయిస్తు న్నామని అంగీకరించాడు. తన లగేజీ బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో సుమారు 1.2 కిలోల గంజాయి ఉండడం నిర్ధారణ అయ్యింది. పోలీస్ మరియు రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకొని, అశోక్ దాస్‌ను అరెస్ట్ చేసి, సంబంధిత నేరవిధానాల ప్రకారం రిమాండ్‌కు తరలించారు.

ఇక రేషన్ సరుకులను డీలర్లే లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

- డీలర్ల సమావేశంలో ఇన్‌చార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేష్

విశాలాంధ్ర - సత్యవేడు : చౌక దుకాణాల ద్వారా జూన్ 1వ తేదీ నుంచి సంబంధిత డీలర్లే రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సత్యవేడు ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక తహసిల్దార్ రాజశేఖర్ ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ సురేష్ మాట్లాడుతూ ఇన్నాళు అమలులో ఉన్న రేషన్ సరుకుల డోర్ డెలివరీని ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు.ఈ నేపథ్యంలో గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ఇందులో భాగంగానే జూన్ ఒకటవ తేదీ నుంచి చౌక దుకాణాల ద్వారా పండుగ వాతావరణం ఉట్టిపడేలా రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు.ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ డీలర్లు అందుబాటులో ఉండి రేషన్ సరుకులను లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేలా చూడాలన్నారు.చౌక దుకాణాల వద్ద లబ్ధిదారులు ఎక్కువసేపు వేచి ఉండేటట్టు చేయరాదన్నారు.రేషన్ డీలర్లు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 12:00 వరకు,సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు తప్పనిసరిగా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించాలన్నారు.అయితే వృద్ధులకు, వికలాంగ లబ్ధిదారులకు డీలర్లే వారి ఇంటికి వెళ్లి రేషన్ సరుకులను డోర్ డెలివరీ చేయాలన్నారు.దీంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రేషన్ సరుకులను విక్రయించాలన్నారు. తదనం తరం తూనికలు కొలతల అధికారి గణేష్ పాత్రో బృందం డీలర్లకు సంబంధించిన వేయింగ్ మిషన్లను తనిఖీ చేసి సీలు వేయడం జరిగింది.ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు సునీల్ జైన్, చంద్రారెడ్డి, రవి,రఘునాథ రెడ్డి, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుని మృతికి సంతాపం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వార్త దినపత్రిక సీనియర్ పాత్రికేయుడు మెహర్‌కుమార్ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ అక్కడికి చేరుకుని మెహర్ కుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అతని తల్లిని ఓదార్చారు. రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. బృందమ్మ మాట్లాడు తూ మెహర్ చాలా మంచి వ్యక్తి అని అతను మరణించడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణాధ్యక్షులు విజయకుమార్, తొట్టంబేడు మండలాధ్యక్షులు రావిళ్ల మునిరాజానా యుడవు, పలువురు నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

రేషన్ యంత్రాలు తనిఖీ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ దుకాణాల్లోని డీలర్ రేషన్ యంత్రాలు తనిఖీ చేపట్టారు. కూటమి ప్రభుత్వంలో షాపు వద్దే రేషన్ పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో జూన్ మాసం నుంచి డీలర్ వద్దకు వెళ్లి ప్రజలు రేషన్ తీసుకోవాలి దాంతో యంత్రాల పనితీరుపై పౌరసరఫరాల శాఖ అధికారులు యంత్రాల పనితీరు, లబ్ధిదారుల వివరాల నమోదు, మరియు రేషన్ సరకుల పంపిణీ సరైన విధానంలో జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. యంత్రాల తనిఖీలో యంత్రాల పనితీరు, ఏదైనా లోపాలు ఉన్నాయా అని పరిశీలి ంచారు.లబ్ధిదారుల నమోదు,రేషన్ కార్డుల వివరా లు, లబ్ధిదారుల వివరాలు యంత్రంలో సరిగ్గా నమోదయ్యాయఏదైనాతప్పులుఉన్నాయాఅనిపరిశీలించారు.

ముక్కంటిని దర్శించుకున్న ఐఏఎస్ అధికారి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శుక్రవారం జార్ఖండ్ సీఎం అడిషన్ చీఫ్ సెక్రటరీ అవినాష్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు పండు ఈగ ఎర్రబుట్టలు సబ్సిడీపై సరఫరా

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం తవణంపల్లి మండలం మరియు ఐరాల మండలంలోని మామిడి రైతులకు పండ్లు ఈగ ఎర్ర బుట్టలు రాయితీపై ఉద్యాన శాఖ ద్వారా సోమవారము నుండి బంగారపాళ్యం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ప్రక్కన ఉన్న ఉద్యాన అధికారి కార్యాలయం (రైతు సేవా కేంద్రం) నందు అందిస్తున్నామని .ఉద్యాన అధికారి సాగరిక తెలియజేశారు .వర్షాలు ముందుగా రావడం వలన ఇప్పటికే పండు ఈగ రైతుల పొలాల్లో నష్టపరచడం గమనించడం జరిగింది .పండు ఈగ వల్ల వాటిల్లే నష్టం నివారించడానికి ఒక బుట్టంలూరుసబ్సిడీ పోను రూ.11/కేరైతులకు అందిస్తు న్నారు .1 ఎకరాకు 8 బుట్టలు, 2.5 ఎకరాకు 20 బుట్టలు ప్రతి రైతుకు గరిష్టంగా 40 బుట్టల వరకు అందిస్తున్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు నక్కల తీసుకొని రావలసిందిగా తెలియజేస్తున్నారు.

పాఠ్య పుస్తకాలు వచ్చేసాయ్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వేసవి సెలవులు ముగిసిన తర్వాత స్కూళ్లు పునఃప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం భారీ వాహనంలో ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు వచ్చేసాయ్. వీటిని లారీ తో పాటు వచ్చిన కూలీలు పాఠశాలలో భద్రపరిచారు .పాఠశాలలు పునఃప్రారంభమైన రోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించేందుకు కూటమి ప్రభుత్వ విద్యా శాఖ అన్ని చర్యలను చేపట్టింది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పుస్తకాల ముద్రణ, సరఫరాను వేగవంతం చేసింది.పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందుబాటులో ఉంటే, విద్యార్థులు వారి విద్యాభ్యాసంలో బాగా రాణిస్తారన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు అందే విధంగా చర్యలు చేపట్టారు.

శ్రీసిటీలో ముగిసిన ఉచిత వేసవి శిబిరం

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ వేసవి శిబిరం (సమ్మర్ క్యాంపు) తమకు విజ్ఞానం, వివిధ అంశాలలో నైపుణ్య శిక్షణతో పాటు వినోదం, ఆహ్లాదాన్ని పంచిందంటూ విద్యార్థులు పేర్కొన్నారు. గత నెల 9న శ్రీసిటీ నైపుణ్య శిక్షణా కేంద్రంలో ప్రారంభమైన వేసవి శిబిరం శుక్రవారంతో ముగిసింది. స్థానిక ఈఎంసి సమావేశమందిరంలో శుక్రవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి శిబిరం పట్ల విద్యార్థులు తమ అభిప్రాయాలను, మధురానుభూతులను పంచుకున్నారు. తమ ప్రాంతంలో గతంలో ఇలాంటివి అందుబాటులో లేవని, ఉచిత భోజన, వాహన వసతితో పాటు చక్కని శిబిరం ఏర్పాటు చేసిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ 9 నుంచి మే 30 వరకు 40 రోజుల పాటు జరిగిన వేసవి శిబిరంలో 9, 10, 11వ తరగతుల పరీక్షలు పూర్తయిన విద్యార్థులు 175 మంది హాజరు కాగా, 50 మంది చివరివరకు పాల్గొన్నారు. శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్, గణిత సూత్రాలు, బేసిక్ కంప్యూటర్ కోర్సు, వ్రాత నైపుణ్యాలు, పోటీ పరీక్షల మెళకువలు, జనరల్ నాలెడ్జి, ప్రపంచ వార్తలు తదితర అంశాలను బోధించారు. యోగా, కరాటే, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, మరికొన్ని క్రీడలలో తర్ఫీదు ఇచ్చారు. క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. ఫైర్ సేఫ్టీ, ప్రాథమిక ఆరోగ్య చికిత్సల పట్ల ప్రత్యక్ష అభ్యసన ద్వారా అవగాహన కల్పించారు. తిరుపతిలోని జంతు సంరక్షణ కేంద్రం, సైన్స్ సెంటర్ క్షేత్ర పర్యటనలు మరియు శ్రీసిటీలోని పెప్సీ, వైటల్ పేపర్స్ పరిశ్రమలు, నర్సరీ సందర్శనలకు తీసుకెళ్లారు. స్థానిక శంకరనేత్రాలయ, కేర్ డెంటల్ వారిచే నేత్ర, పంటి వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు చేశారు. శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి వివిధ కోర్సులతో ఈ కార్యక్రమాన్ని రూపొందించి మార్గనిర్దేశం చేశారు. వేసవి సెలవులను వృధా చేయకుండా గ్రామీణ విద్యార్థులకు విజ్ఞానం, నైపుణ్య శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేసవి శిబిరం విజయవంతం కావడంపట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని వినూత్న కోర్సులతో ఇకపై ప్రతిఏడాది వేసవి శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే పరిసర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావసతులు మెరుగు పరిచామన్న ఆమె, దీనిని నిరంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. అధ్యాపక బృందం రంజిత (క్రాఫ్ట్), దుష్యంత్ (పోటీ పరీక్షలు), ఉమా మరియు నేహా (వ్యక్తిత్వ అభివృద్ధి), సాయి లక్ష్మి (ఇంగ్లీష్), సౌమ్య (కంప్యూటర్లు), కోదండం (యోగా మరియు కరాటే), క్రీడా సెషన్లకు మ్యాజిక్ బస్ ఫౌండేషన్ నిపుణులు వేసవి శిబిరం శిక్షకులుగా వ్యవహరించారు. ముగింపు వేడుకలలో విద్యార్థులు ఆటపాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీరామచంద్ర మెడికల్ సెంటర్ డాక్టర్ సులోచన, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి యోగా శిక్షణ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గత మూడు రోజులుగా నిర్వహించినటువంటి యోగా కార్యక్రమం శుక్రవారంతో ముగిసినది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉద్యోగులు సచివాలయ సిబ్బంది తర్ఫీదు పొందడం జరిగినది. వీరు ఈ యోగా కార్యక్రమాన్ని వారి యొక్క పంచాయితీలలో క్షేత్రస్థాయి ప్రజలకు బోధించడం జరుగుతుందని ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సంబంధిత గ్రామాల ప్రజలు ఈ శిక్షణలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని, ప్రతిరోజు యోగా కోసం కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందని, అందరూ యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని, ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు బాలాజీ, శాంతి, అమరావతి ఏపిఒ హరినాథ్ ఎంసిఒ సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, చంద్రశేఖర్, బాలాజీ, సురేష్ తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

యోగాతో శారీరక ఒత్తిడి నియంత్రణ సాధ్యం

విశాలాంధ్ర-కార్వేటినగరం: యోగాతో శారీరక ఒత్తిడిని నియంత్రించ వచ్చని ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో యోగాంధ్రలో భాగంగా ప్రభుత్వ అధికారులకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా అనేది మన భారతదేశానికి అతి పురాతన సంపద.. ఇది కేవలం వ్యాయామ మాత్రమే కాదని. ఇది జీవన శైలిలో ఒక భాగమన్నారు. యోగా ద్వారా మని శరీరంలోని ప్రతి అవయవం శక్తివంతంగా మారుతుందని చెప్పారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అలాంటి ఒత్తిడిని జయించడానికి యోగాసనాలు ఎంతో అవసరమన్నారు మన జీవితంలో ఆరోగ్యం అంటే కేవలం రోగాలు లేకపోవడమే కాదు. శరీరం. మనస్సు, ఆత్మ, అన్ని కలిసి సమతుల్యతను యోగా ఆసనాలు తెస్తుందని గుర్తు పేర్కొన్నారు. రోజుకి 15 నుంచి 20 నిమిషాలు యోగాసనాలకు కేటాయిస్తే మనం నిత్యం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. పురాతన కాలం నుంచి మన భారతదేశ ప్రజలు యోగాను ప్రోత్సాహిస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో భాగంగా యోగా నిపుణులు అధికారులకు వివిధ రకాలైన యోగాసనాలపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో విద్యావతి సచివాలయ సిబ్బంది. వివిధ శాఖల సిబ్బంది పలువురు. పాల్గొన్నారు.

సతీష్‌కి మండల అధ్యక్షుడు నివాళి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని గడ్డంవారి పల్లి పంచాయతీ బత్తలాపురం గ్రామానికి చెందిన కడప నందు నిర్వహించిన మహానాడుకు వెళ్లారు. కార్యక్రమం ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో కందూరు మరియు సోమల మార్గ మధ్యలో అశ్వస్థతకు గురై గుండె పోటు కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న చౌడేపల్లి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) బత్తలాపురం గ్రామానికి చేరుకుని సతీష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాల తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికీ చెందిన కీర్తిశేషులు స్వర్గీయ గువ్వల రామకృష్ణ రెడ్డికి అత్యంత సన్నిహితులు అదవి గుర్రప్ప మరణించడం జరిగింది,వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాస్ రాష్ట్ర కార్యదర్శిగా మల్లారపు వాసు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: మదనపల్లి పట్టణం లోని రాజ్ భవన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) రాయలసీమ ప్రతినిధుల సమావేశంలో తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన మల్లారపు వాసు ను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బాస్ కేంద్ర కమిటీ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వాసు నూతన రాష్ట్ర కార్యదర్శి హోదాలో బాధ్యతలు స్వీకరించారు. కమిటీ కాలపరిమితి ఒక సంవత్సరం ఉండనుంది. పూలే, పెరియార్, అంబేడ్కర్ ఆశయాల సాధనకు పనిచేస్తానని ఆయన చెప్పారు.

వైష్ణవి దేవికి పంచామృతాభిషేకం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని పూదిపట్ల లో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయమే అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామికి పంచామృతాభిషేకం విశేషంగా జరిగింది. అనంతరం పుంగనూరు, మదనపల్లి, చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు ఉభయ దారులు బాలాజీ రావు అనసూయమ్మలు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

డాక్టర్ శేఖర్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కార్వేటినగరం: డాక్టర్ వి.శేఖర్ చేసిన సేవలు అభినందనీయమని మాజీ అడిషనల్ డైరెక్టర్ రెడ్డి ప్రకాష్ అన్నారు. సకువరం డైట్ కళాశాలలో ఏర్పాటుచేసిన శేఖర్ పదవి విరమణ సన్మాన సభకు పుత్తూరు మాజీ డివై ఈవో ప్రభాకర్ రాజు అధ్యక్షత వహించారు. డైట్‌లో అధ్యాపకులుగా పుత్తూరు డివైఈవో గా డిప్యూటీ డైరెక్టర్ గా, ఉమ్మడి చిత్తూరు జిల్లా డీఈవోగా , తిరుపతి జిల్లా మొదటి అండ్ డీఈవోగా ప్రస్తుతం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శేఖర్ విశిష్ట సేవలు అందించారన్నారు. అన్నమయ్య జిల్లా డీఈఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ శేఖర్ దగ్గర చదువుకున్న ఛాత్రోపాధ్యాయులు ఉపాధ్యాయులుగా రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ గీతా నాథ్ మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయులంటే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ డాక్టర్ శేఖర్ చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం డాక్టర్ శేఖర్ దంపతులను అధ్యాపకుల బృందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తిరుపతి డివైఈవో బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎండంపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎస్టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు ముత్యాల రెడ్డి ఎస్ ఎస్ నాయుడు వేణుగోపాల్ పిఆర్‌టియు బాలాజీ గురుమూర్తి, ఆపాస్ గిరి ప్రసాద్ ఎంఈఓ లు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ సతీష్ బాలసుబ్రమణ్యం మాజీ ఎంఈఓ లు యుగంధర్ రెడ్డి కేశవులు గాజుల నిర్మల డాక్టర్ కోటేశ్వర్ శంకరయ్య బాబు కిషోర్ కుమారి హెచ్ఎంలు ఎంఈఓలు ఉపాధ్యాయులు తిరుపతి చిత్తూరు జిల్లా నుండి అధ్యాపకులు పాల్గొని సన్మానించారు.

ఏదీ సమయపాలన..?

- మధ్యాహ్నం 12 గంటలైనా తెరచుకోని గ్రామ సచివాలయం తలుపులు
- ఉద్యోగుల పనితీరుపై ప్రజలు అసంతృప్తి
- ఇదే బాటలో మండలంలోని పలు గ్రామ సచివాలయాలు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలానికి చెందిన వసంతపురం గ్రామంలో గ్రామ సచివాలయం నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటలకు తెరుచుకోవాల్సి ఉన్నా, శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటల వరకూ తెరవకపోవడం గ్రామస్తుల ఆగ్రహానికి దారితీసింది. ప్రజలు పనిచేసే సమయాన్ని కోల్పోయి, తమ పనులన్నీ ఆలస్యమవుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే బాటలో మండలంలోని పలు సచివాలయాలు నిర్వాకం. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'గ్రామ సచివాలయ' వ్యవస్థ ప్రజలకు సేవలందించేందుకు ఏర్పాటయ్యింది. అయితే, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అసలు ఆ లక్ష్యం చేదోవుతోంది. ఉదయం నుంచే కార్యాలయం దగ్గరకు వచ్చిన గ్రామస్తులు తలుపులు మూసి ఉండటాన్ని గమనించి నిరాశ చెందారు. అదేవిధంగా, ఆధార్ సేవల క్రమంలో (చిన్నపిల్లలకు) మొదటి నమోదు ఉచితంగా చేయాల్సిన నిబంధన ఉన్నా, రూ.100 వసూలు చేస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇది ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ, సంబంధిత అధికారులు తక్షణం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సేవలు ప్రజలకు సమయానికి, ఉచితంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతి పౌరుడు తమ హక్కులను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పౌరహక్కుల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తాహశీల్దార్ హనుమంతు అన్నారు. చౌడేపల్లి మండలం పరికిదొనలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ హనుమంతు మాట్లాడుతూ ఎప్పుడైనా, ఎక్కడైనా పౌరహక్కులకు భంగం కలిగినా, అవతలి వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి పౌరుడు హక్కులను కాపాడుకోవడం కోసం కృషి చేయాలని, అలాగే ప్రతి పౌరుడు చట్టం గురించి తెలుసుకొని తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ భారతి, గ్రామ రెవిన్యూ అధికారి, పోలీసులు, సంఘసేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యోగాతో సంపూర్ణఆరోగ్యం పొంద వచ్చని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాయన్నారు. యోగా సాధనతో నిత్యం ఉత్సాహంగా ఉండవచ్చున్నారు. రోగులు దరి చేరవని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు అరగంటపాటు యోగా సాధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ పట్టణ సీఐ గోపి, రూరల్ సీఐ రవి నాయక్, బివిన్ కండ్రిగ సిఐ తిమ్మయ్య, పోలీసులు, బిజెపి పట్టణ అధ్యక్షుడు హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘాల సేవా సమితి ఐక్యతకు కృషి చేయండి

విశాలాంధ్ర-పుత్తూరు: రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నియోజక వర్గాలలో పర్యటించి జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా త్వరలోనే రాష్ట్ర కమిటీని బలోపేతం చేయనున్న తరుణంలో మన తిరుపతి జిల్లాలోఉన్న బ్రాహ్మణ సంఘాలను అన్నిటిని కలుపుతూ తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘం ఆవిర్భావ మహోత్సవానికి శ్రీకారం చుట్టినట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు వేదం హరిప్రసాద్, పుత్తూరు నియోజక సమన్వయ కర్త బాలాజీ శర్మ తెలిపారు. తిరుపతి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్న బ్రాహ్మణ సంఘాలను అన్నింటినీ కలుపుతూ తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి ఏర్పాటుచేసి బ్రాహ్మణుల్లో ఐకమత్యంగా మెలిగే విధంగా కృషి చేసినట్లుగా తెలిపారు. తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాలు అన్నిటినీ కలపాలని లక్ష్యంతో గత ఫిబ్రవరి నుంచి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో బాలాజీ రావు, లలిత, గీతా, విజయ కుమార్ పర్యటించినట్టు పేర్కొన్నారు. సంఘాలు ఎన్ని ఉన్నా బ్రాహ్మణులు అందరూ ఒకటేనని చెబుతూ ఈనెల 31వ తేదీన శ్రీకాళహస్తిలో బ్రాహ్మణ సమ్మేళనం నిర్వహించి అందులో జిల్లాలోని వివిధ బ్రాహ్మణ సంఘాల అధ్యక్షులను, కార్యవర్గాన్ని పరిచయం చేయనున్నారు. బ్రాహ్మణ సంక్షేమమే లక్ష్యంగా తిరుపతి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అనే పేరుతో ఈనెల 31న శ్రీకాళహస్తిలో బ్రాహ్మణ భవనం నందు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ఆ రోజే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరాజు ప్రకాశం శాస్త్రి, కొత్తపల్లి అజయ్ కుమార్, డాక్టర్ చక్రవర్తి రాఘవన్, బాబు స్వామి, ఆలూరు రామకృష్ణల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వాసుదేవరావు హాజరవుతున్నారు.

ఐదేళ్లలో ఏమీ చేయలేదు.. ఐదు నెలల్లో ఏం చేస్తాం

మున్సిపల్ కౌన్సిలర్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని మున్సిపల్ సమావేశ మందిరం నందు శుక్రవారం వార్డు సభ్యులతో సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. అజెండాలో 30 అంశాలను పొందుపరచగా ఇందులో 28 మాత్రమే ఆమోదించడం జరిగింది. వైయస్సార్సీపి కౌన్సిలర్లు ఎమ్మెల్యేతో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తమ వార్డుల్లో ఒక్క అభివృద్ధి పనులు జరగలేదని ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు మొహం చూపించలేని పరిస్థితిలో ఉన్నామని కనీసం మీ ప్రభుత్వం లో అయినా అభివృద్ధి జరిగేలా చూడాలని వార్డు సభ్యులు ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ నీ కోరారు. ఐదు నెలలు మాత్రమే తమకు పదవీకాలం ఉందని ఐదు సంవత్సరాలలో చేయని అభివృద్ధి అయిదు నెలల్లో ఏమి చేయగలమని వైఎస్ఆర్సిపి వార్డు సభ్యులు వాపోయారు. రోడ్లు, కాలవలు మరమ్మతులు కూడా చేయించలేని పరిస్థితిలో వైసీపీ పాలన జరిగిందన్నారు. మున్సిపాలిటీలో పన్నులు పెంచారే కానీ ఎక్కడ అభివృద్ధి జరగలేదని తెలుగుదేశం ప్రభుత్వం లో అయినా సులూరుపేటని అభివృద్ధి బాటలో నడిపించాలని కోరుతున్నామని వార్డు సభ్యులు ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాదలూరులో సివిల్ రైట్స్ డే

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని కాదలూరు ఎస్సి కాలనిలో శుక్రవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని తాసిల్దార్ శరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని తాసీల్దార్ శరత్ బాబు మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే కార్యక్రమం ద్వారా మీ గ్రామంలో ఉన్న ఏ సమస్య అయినా ఇక్కడికి వచ్చిన అధికారులకు తెలియపరిచి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారు. త్రాగునీరు, డ్రైనేజీ సమస్య, పక్కా గృహాలు, పోలీస్ స్టేషన్ సమస్యలు, గ్రామంలో ఉన్న ఏ సమస్య అయినా వచ్చిన అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రతి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి నెల ఇంటింటికి వచ్చి ఇచ్చే రేషన్ బియ్యం వచ్చే నెల నుండి రేషన్ షాప్ వద్దకే వెళ్లి తీసుకోవాలని, ఆరోగ్యం సరిలేక మంచం మీద ఉన్నవాళ్లకి, 65 సంవత్సరాల పైబడిన వాళ్లకు, వికలాంగులకు, రేషన్ డీలర్ ఇంటి వద్దకు వచ్చి రేషన్ అందజేస్తారని తాసిల్దార్ తెలిపారు. పై కార్యక్రమంలో తడ మండలంలోని అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ షాపుల తనిఖీ చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని వివిధ పౌరసరఫరా కేంద్రాలను తాహశీల్దార్ హనుమంతు తమ సిబ్బందితో కలిసి రేషన్ షాపులను తనిఖీ చేశారు. అందులో భాగంగా ఎవరు కూడా తూకాలలో తేడాలు రాకూడదని, ఎక్కడ కూడా ఉచిత బియ్యం కు డబ్బులు వసూలు చేయకూడదని, అనుమానం వస్తే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తనిఖీలు చేపడతామని, ఎక్కడైనా స్టాక్ తేడాలు ఉంటే చర్యలు తప్పవని రేషన్ డీలర్లను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ నందిని, రెవిన్యు ఇన్స్పెక్టర్ భారతి, గ్రామ రెవిన్యూ అధికారులు, రెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.

వార్త విలేకరి మెహర్ కుమార్ తుదిశ్వాస

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల వార్త దినపత్రిక విలేకరి చిట్టత్తూరు మెహర్ కుమార్ (40) గురువారం రాత్రి ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు. మెహర్ కుమార్ తన విధులు ముగించుకున్న తరువాత శ్రీకాళహస్తి పట్టణంలోని నగరివీధికి వెళ్లాడు. అక్కడ కొద్దిసేపు ఉన్న తరువాత ఇంటికి వెళ్లడానికి బయలుదేరాడు. ఈ సందర్భంగా మేడ నుంచి కిందికి దిగే సమయంలో పొరబాటున కాలుజారి పడిపోయాడు. మెహర్ కుమార్ ఈ సమయంలో ఒంటరిగా ఉండటంతో ఎవరూ గమనించలేదు. దీంతో ఆయనకు దెబ్బలు తగిలి స్పృహ తప్పి అక్కడే ఉండిపోయాడు. రాత్రంతా అలానే ఉండి పోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. శుక్రవారం ఉదయం ఆ మేడ మీద ఉన్న దుకాణం వద్ద చెత్త ఊడ్చడానికి ఓ మహిళ వచ్చింది. గేటు వద్ద పడి ఉన్న మెహర్ కుమార్ ను గమనించి చుట్టు పక్కల వారికి చెప్పింది. వారు 108కు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి పరిశీలించగా అప్పటికే మెహర్ కుమార్ తుదిశ్వాస విడిచినట్లు గుర్తించారు. ఆ తరువాత మెహర్ కుమార్ భౌతిక కాయాన్ని కొండమిట్టలోని స్వగృహానికి తరలించారు. మెహర్ కుమార్ భౌతిక కాయానికి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు నివాళులు అర్పించారు. ఎంతో నిబద్ధతతో పని చేసే మెహర్ కుమార్ అకాల మృతి పత్రికా రంగానికి తీరని లోటని పలువురు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు.

'సహిత' విద్యాభివృద్ధికి ముందడుగు

విశాలాంధ్ర-పుత్తూరు: అడిషనల్ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు పుత్తూరు పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సహిత విద్యా కేంద్రాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహిత విద్య అంటే విద్యార్థులలో సామాజిక, భావోద్వేగ, నైతిక మరియు సాంస్కృతిక విలువల పెంపుదలతో పాటు అధిక మానవీయ విలువల అలవరచే విధానంగా ఇచ్చే విద్య ఈ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధన అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సహిత విద్య అనేది విద్యార్థిని ఒక మంచి మనిషిగా తీర్చిదిద్దే విద్యా విధానం ఈ నేపథ్యంలో స్థానిక పీఎం శ్రీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆటిసమ్ సహిత విద్యా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలంను, వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఎం ఈ ఓ బి. తిరుమలరాజు, ఎం. బాలసుబ్రమణ్యం, పాఠశాల హెచ్ఎం భువనేశ్వరితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు పి. ఆనంద్, వి. సూర్య కుమారి, హేమలత లు పాల్గొన్నారు.

ప్రాణాన్ని కాపాడటంలో రక్తదానమే కీలకం

కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు ప్రాణాన్ని కాపాడటంలో రక్తదానమే కీలకపాత్ర పోషిస్తుందని ఎన్సిసి కమాండెంట్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే అన్నారు. రామచంద్రాపురం మండలం సి.రామాపురం లోని వెరిటాస్ సైనిక పాఠశాల ఆవరణలో 11 ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్సీసీ తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యాలయాల ఆధ్వర్యంలో కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర రామనారాయణ రుయా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ హరిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరంలో ఎన్ సి సి క్యాడెట్లు 75 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంలో డాక్టర్ హరిత మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి రక్తం కోల్పోయిన వారికి బ్లడ్ బ్యాంక్ నుంచి దాతలు ఇచ్చిన రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడుతున్నామని చెప్పారు. తలసేమియాతో బాధపడే చిన్నారులకు ప్రతినెల రక్తం అందించాల్సిన పరిస్థితి ఉందని, వారికి కూడా బ్లడ్ బ్యాంక్ నుంచే ఇస్తున్నట్లు వివరించారు. రక్తం దానంగా ఇచ్చిన వారికి ఎలాంటి అనారోగ్య పరిస్థితులు రావని తెలిపారు. దాతలు అందించే రక్తం పలువురికి ప్రాణాపాయం నుంచి కాపాడటానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్సిసి క్యాడెట్లు రక్తదానం చేసేందుకు అంగీకరించడం సమాజ సేవలో భాగమేనని వారిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండెంట్ శిక్షణ అధికారి రాజశేఖర్, శ్రీనివాసులు. కార్యాలయ పర్యవేక్షకులు పి సురేష్ కుమార్, ఎన్సిసి క్యాంపు పర్యవేక్షకులు కే గుణశేఖర్, ఏఎన్ఓలు, రుయా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ గోవిందమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రఘు, టీం సభ్యులు, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ ఆనంది హరి అధ్యక్షతన ఈ నెల 31వ తేదీ మున్సిపల్ సమావేశమందిరంలో జరుగుతుందని కమిషనర్ మంజునాథ్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంకు వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యులు, అన్నీ విభాగాల అధికారులు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

మహిళ మృతి కేసును ఛేదించిన నాయుడుపేట పోలీసులు

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మద పాలెం గ్రామంలో జరిగిన మహిళ మృతిని చేదించిన నాయుడుపేట పోలీసులు, మృతురాలు గండల్లా కృష్ణవేణి (28) మృతికి తన భర్త అయినా మాణిక్యాల శ్రీనివాసులు (27) ముద్దాయి కారణమని తెలిపిన నాయుడు పేట అర్బన్ సిఐ బాబి, ముద్దాయి శ్రీనివాసులు వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని ఉన్నారన్న అనుమానంతో భార్య కృష్ణవేణి నిలదీయడంతో గొడవ పులి కాలువ వద్దకు రావడంతో ఇరువురి మధ్య గొడవ పెరిగి ముద్దాయి మ్మ బండరాయితో ముఖంపై కొట్టగా ఆమె ముక్కులో నుండి రక్తం వచ్చి పడిపోగా ఆమె గొంతు పై కాలు పెట్టి తొక్కగా మృతురాలు చనిపోయినట్లు మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముద్దాయి కోసం గాలించిన పోలీసులు ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు నాయుడుపేటలోని మల్లం జంక్షన్ వద్ద ముద్దాయిని అదుపులోకి తీసుకొని రిమైండ్ కు పంపుతున్నట్లు సీఐ బాబి తెలియజేశారు.

ప్రకృతి ఆరాధన భారతీయ సంస్కృతి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రకృతి ఆరాధన భారతీయ సంస్కృతి గొప్పతనం రాబోయే తరాలకు ప్రకృతి ప్రేమను నేర్పవలసిన అవశ్యకత ఉందని సిమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్ వి కుమార్ తెలిపారు శుక్రవారం సాయంత్రం వేమన విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత బివి రమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీవీ రమణ జర్నలిస్టులుగా పరిశోధన ప్రేమికుడిగా రచయితగా బహుముఖ ప్రజ్ఞావంతు లుగా అభివర్ణించారు. సభకు వేమన విజ్ఞాన కేంద్ర కార్యదర్శి మల్లారపు నాగార్జున అధ్యక్షత వహించారు. ఈ సభలో తెలుగు భాష ఉద్యమ సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాదెండ్ల శ్రీ నారాయణ తిరుపతి జిల్లా రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ మనవ గంగాధర్ ప్రసాద్ బివి రమణ ప్రతిభను కొనియాడారు గ్రీన్ జర్నలిస్ట్ అవార్డు స్ఫూర్తిదాయకమని అంటూ రమణ ఘనంగా సత్కరించారు. మోహన్ సాకం నాగరాజు దామోదరం ఎం.ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-కోట: కోట పట్టణంలో వెలసియున్న కోటమ్మతల్లి అమ్మవారి ఆలయానికి శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీ కవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నెల్లూరు నగరానికి చెందిన కీ.శే. దువ్వూరు వెంకటరామిరెడ్డి, సుజాతమ్మ, పద్మజమ్మ జ్ఞాపకార్థంగా దువ్వూరు నగేష్ రెడ్డి, శైలజమ్మ, శ్రీజేష్ రెడ్డి, శ్రావ్య, కౌశిక్, సుజీషా, యాష్, ధృవ్ ఉభయదాతలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ఉభదాతలకు అమ్మవారి సారె, చీర, పసుపు, కుంకుమను అందచేశారు. నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీ కవితమ్మ దంపతులు ఆలయ సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వాకాటి బాలక్రిష్ణారెడ్డి, గాది భాస్కర్, ఆవుల సుబ్బయ్య, వెంపులూరు బాబురావు, తన్నమాల కోటారెడ్డి, శరవణన్, బాలు, శ్రీరాం సుధాకర్, బల్లవోలు సుధాకర్ స్వామి, ఆలయ కమిటీ సిబ్బంది వెంకట కృష్ణయ్య, కుమార్,సాయి, సుధీర్, సందీప్, సుబ్రహ్మణ్యం, వెంకయ్య,ఇప్పలపల్లి కిష్టయ్య, రామయ్య, కోటేశ్వరరావు, ఆలయ పూజారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చేదెన్నడో..

- గుంతల మయంగా ఆర్మీనుపాడు రోడ్డు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని ఆర్మీనుపాడు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయంగా మారిపోయింది. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెదపరియ నుండి జయంపు వరకు ఉన్న ఈ ఆర్అండ్బి రోడ్డు సుమారు 20 కిలోమీటర్లు పొడవు ఉన్నది. ఈ రోడ్డుకు చిల్లమాను చేను, వజ్జవారిపాలెం పంచాయితీల సమీపంలో ఈ రోడ్డుకు ఇటీవల రోడ్డు పనులు జరిగాయి. అయితే ఆర్మీనుపాడు, పెదపరియ పంచాయితీ పరిధిలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్ల కు మాత్రం పనులు జరుపకపోవడంతో రోడ్లు గుంతలగా మారి పోవడంతో వాహనాలు నడపాలంటేనే డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడు ఈ రోడ్డు మార్గాన వాహనాలు రద్దీగా తిరుగు తుంటాయి. ఈ గుంతల రోడ్డులో వాహనాలు ఎదురెదురు వచ్చినప్పుడు పక్కకు తిప్పుకోవడంలో డ్రైవర్లు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుంతల రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరుతినట్లుగా వ్యవహరిస్తూ ఈ రోడ్డు పనులు పై నిర్లక్ష్యం చేస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలకు పోవాలంటే సైకిళ్లు, ఆటోలలో వెళుతుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారి తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గుంతలగా ఉండడం వల్లనే ఇటీవల స్కూటర్పై వెళుతూ చెల్లమానుచేను సమీపంలో ఒక మహిళ రోడ్డు ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

యోగా శిక్షణ డైరెక్టర్లకు సన్మానం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: యోగా శిక్షణ కార్యక్రమం మూడవరోజు మండలం కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడింది యోగా మాస్టర్ మనోజ్ కుమార్ మరియు శిక్షణ పొందిన ఫిజికల్ డైరెక్టర్స్ హరి, ఉదయ్ కుమార్, కిరణ్ కుమార్, గోపి యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు మూడవరోజు శిక్షణ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత వారిని సన్మానించడం నిర్వహించారు మానసిక శారీరక ఆరోగ్యాల కోసం అందరికీ యోగా అవసరమని ఇక్కడ శిక్షణ పొందిన సచివాలయం ఉద్యోగస్తులు క్షేత్రస్థాయిలో గ్రామస్తులకు యోగ పైన అవగాహన కలగజేయాలని ఎంపీడీవో బాలాజీ పంచాయతీ విస్తరణాధికారి శారదా దేవి తెలిపారు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సచివాలయ స్థాయిలో యోగా అభ్యాసనము అవగాహనకు సంబంధించి అన్ని వయసుల వారికి రకరకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బోయకొండలో రాహుకాల అభిషేకం

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ జే.ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి తీర్థం భక్తుల కోరిక మేరకు గతంలో ఏర్పాటు చేసిన చోటనే మూల స్థానం ముందుభాగంలో ఏర్పాటు చేయడమైనది.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉప కమీషనర్ ఏకాంబరం తెలియజేశారు. అమ్మవారి ఆశిస్సులతో వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారిచే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారని, ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు, విరాళాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవనం లో సంప్రదించవచ్చునని, ఇచ్చిన విరాళాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

యేసయ్య మృతి తీరని లోటు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండలం గోవిందప్ప నాయుడు కండ్రిగ గ్రామపంచాయితీకి చెందిన దళితవాడ లో అనారోగ్యంతో బాధపడుతూ యేసయ్య మృతి పట్ల సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి నూకతోటి రాజేష్ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఎంపీపీ దివాకర్ రెడ్డి రాష్ట్ర విభాగ వాణిజ్య కార్యదర్శి అన్నా దొరై మండల కన్వీనర్ సొరకాయలు యేసయ్య మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాకేష్ కిరణ్ మాట్లాడుతూ యేసయ్య మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి భరోసానిచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఉంటుందని ఏ ఇబ్బందులు తలెత్తినా వైయస్సార్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు పోయినందప్ప నాటికంటే దళితవాడలో ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని అన్ని విధాల దగ్గరుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి రాజకీయాల్లో వైకాపా పార్టీలో ఉన్నానని మీ అందరికీ సేవలు అందిస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గోవింద పనాలి కండ్రిగ గ్రామపంచాయతీ సర్పంచ్ మురళి ఎంపీటీసీ రవి శంకర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ మండల కార్యదర్శి మంజునాథ్ బాబు అన్నా మలై మోహన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

- స్మశానం ఆక్రమణ పై ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- యానాది సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలం లోని మన్నూరు గ్రామంలోని గిరిజనుల స్మశాన స్థలాన్ని జడపల్లి రమణయ్య అనే వ్యక్తి ఆక్రమించాడు. పోలీస్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి నెలల గడుస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదని యానాది సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు తలపల చెంచు మల్లికార్జున అన్నారు. శుక్రవారం యానాది సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎనబై సంవత్స రాలుగా గిరిజన కాలనీ లో మృతి చెందిన వారిని ఖననం చేసే స్మశాన స్థలాని రమణయ్య ఆక్రమించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉన్నటు వంటి 1.75 ఎకరాల స్థలంలో ఒక ఎకరా భూమి దురాక్రమణ చేసి నిమ్మమొక్కలు సాగుచేస్తుండే కాకుండా మిగిలిన 75 సెంట్లు భూమిని ఆక్రమిం చేందుకు ఎనబై ఏళ్ల వయస్సు కలిగిన పచ్చని చెట్లను నరికి వేయడం అన్యాయం అన్నారు. అంతే కాకుండా ఆక్రమణ గురించి ప్రశ్నించిన గిరిజను లను భయభ్రాంతులకు గురిచేస్తూ వారిపై దౌర్జన్యా నికి దిగి కులం పేరుతో దూషించి దిక్కున్న చోట చెప్పుకోమంటూ బెదిరించిన తీరు చూస్తే గిరిజను లకు రక్షణ లేకుండా పోతుందన్నారు. స్మశానం ఆక్రమించి కులం పేరుతో దూషించిన రమణయ్య పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయా లని, ఆక్రమణలు తొల గించి న్యాయం చేయా లని రెవెన్యూ గ్రామ పోలీసు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఉన్నత అధికారులు స్పందించి స్మశానం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని ఆక్రమనలు తొలగించి గిరిజనుల స్మశానాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ మాజీ సభ్యులు అడివయ్య, చిరంజీవి మహిళా నాయకురాళ్లు వెలుగోటి రేవతి, పానబాకుల కల్పన, లక్ష్మయ్య, పెంచలమ్మ, చిన్న అంకయ్య, వెంకట రమణయ్య. తదితరులు పాల్గొన్నారు.

జయరామ్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల పోలీస్ స్టేషన్‌లో సేవలందించిన జయరామ్ కానిస్టేబుల్ పదవీ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్, స్టేషన్‌లో పనిచేస్తున్న ఇతర కానిస్టేబుళ్లు, సహోద్యోగులు మరియు బంధువులు జయరామ్‌ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జయరామ్ తన వృత్తిపరమైన జీవితంలో ప్రజాసేవలో విశేషంగా కృషి చేశారు. ఆయన సేవలు పోలీస్ విభాగంలో మరువలేనివని, ఆయన అనుభవం కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. చివరగా, స్నేహపూర్వక వాతావరణంలో వీడ్కోలు కార్యక్రమం ముగిసింది.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పనిసరి

డిస్కమ్ ప్రధాన కార్యదర్శి అరవ జయమణి పిలుపు

విశాలాంధ్ర-పలమనేరు: సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ పలమనేరు సబ్ డివిజన్ ముఖ్యుల సమావేశం షరీఫ్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ మరియు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) డిస్కమ్ ప్రధాన కార్యదర్శి అరవ జయమణి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు కొంతమంది కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పి.ఫ్. అమలు చేయడం లేదని వాపోయారు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు సమావేశం సందర్భంగా పలమనేరు సబ్ డివిజన్ లో 3045 యూనియన్ నుండి ఏఐటీయూసీ లో చేరినందుకు కార్మికులకు డిస్కమ్ ప్రధాన కార్యదర్శి ఆరవ జయమణి అభినందనలు తెలిపారు. ఏఐటీయూసీ సంఘం పై నమ్మకం ఉంచి చేరినందుకు కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల పైన నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పలమనేరు ఏఐటీయూసీ నాయకులు సి.చెన్నకేశవులు, బుర్ర మంజునాథ్ బాబు, పుంగనూరు ఏఐటీయూసీ నాయకులు పి.వెంకటరమణారెడ్డి, కే.రామ్మూర్తి లు పాల్గొని ప్రసంగిస్తూ విద్యుత్ శాఖలో షిఫ్ట్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, మీరు చేస్తున్న న్యాయ పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో షరీఫ్, కార్తికేయన్, రవీంద్ర, వినాయక, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

విశాలాంధ్ర-పలమనేరు: ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అధికారులకు సూచించారు. పలమనేరు పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ మరియు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల అంశంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంటావూరు కాలనిలో గుర్తించిన ఇంటి స్థలాల అంశంపై వివరాలు అడిగి తెలుసుకుని త్వరలో అర్హులైన పేదలను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని తహసీల్దార్ ఇర్షన్నాథన్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై జనుము జీలుగు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: రాయతీ ధరలపై జనుము, జీలుగా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు పరమశివం సంయుక్తంగా జనుము జీలుగా విత్తనాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. ఇందులో భాగంగానే ఇటీవల పాడి రైతులకు పశువుల షెడ్డు నిర్మాణాలకు నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భూసారాన్ని పెంచడానికి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఏవో మురళీ మాట్లాడుతూ మండలానికి జనుము 90 క్వింటాళ్లు, జీలుగ 95 క్వింటాళ్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఒక ఎకరాకు జీలుగు విత్తనాలు 10 కిలోలు అవసరం కాగా 50 శాతం సబ్సిడీ పోను రైతులు 615 రూపాయలు చెల్లించాలన్నారు. అలాగే జనుము 16 కిలోలు అవసరం కాగా 10 కిలోల జనుము 50 శాతం సబ్సిడీ పోను 545 రూపాయలను చెల్లించాలని ఆయన వివరించారు. ఈ విత్తనాలు విత్తిన 45 రోజుల తర్వాత భూమిలో కలియ దున్నితే భూసారం పెరుగుతుందన్నారు. అందువల్ల రైతులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శశిమోహన్ నాయుడు, షణ్ముగం, గుర్రప్ప, వ్యవసాయ శాఖ ఏవో మురళి, సిబ్బంది పూర్ణ, స్వర్ణ, మదన్మోహన్, మురళి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ 'షైన్స్'ని విడుదల చేసిన ఐటిసీ

విశాలాంధ్ర-తిరుపతి: ప్రముఖ ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్ (వెన్న) కుకీని విడుదల చేసింది. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనందకరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోంది. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చినట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుంది. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీని విడుదల చేసింది, ఇది దాని తాజా ఆవిష్కరణ గురించి వెల్లడిస్తుంది. రుచి మరియు ఆకృతిని పెంచే ప్రత్యేకమైన మెరిసే చక్కెర గ్లేజింగ్‌తో రూపొందించబడిన, ఈ కుకీలోనోరూరించే వెన్న నింపబడింది, కుకీ కొరికిన ప్రతిసారీ మహోన్నతమైన మరియు సంతృప్తికరమైన రుచిని అందిస్తుంది. దీనిలోని కరకరలాడే ఎనిమిది పొరలు ఒక ప్రత్యేకమైన, నోటిలో కరిగిపోయే అనుభవాన్ని సృష్టిస్తాయి, అసమానమైన ట్రీట్‌గా మారుస్తాయి. రోజువారీ స్నాక్స్ అనుభవాన్ని షైన్స్ మెరుగుపరుస్తుంది, ఇది పగటిపూట తినడానికి, టీ-టైమ్ క్షణాలను ఆస్వాదించటానికి సరైన అనుబంధంగా మారుస్తుంది. మామ్స్ మ్యాజిక్ ఒక టీవీసీని విడుదల చేసింది, ఇది తన బిడ్డ ఎదుగుదలలో ఒక తల్లి యొక్క తిరుగులేని మద్దతు యొక్క సారాంశాన్ని అందంగా ఒడిసిపడుతుంది. ఈ చిత్రంలో, నదియా మొయిదు ఒక తల్లి పాత్రను పోషించారు. ఆమె క్రంచీ బటర్ కుకీపై సున్నితమైన చక్కెర గ్లేజింగ్‌ను వర్తింపజేయడం వల్ల దానిలోని మెరుపు ఎలా బయటపడుతుందో అందముగా తెలియజేస్తారు. అదేవిధంగా, చెన్నైలో చెస్ శిక్షణ పొందాలనే తన కుమార్తె కలను నెరవేర్చడానికి మద్దతు ఇవ్వడం, దానికోసం తమ మామగారిని సున్నితంగా ఒప్పించడం, తద్వారా ఆమె తన బిడ్డ సామర్థ్యాన్ని వెలికి తీసుకురావటానికి కృషి చేయటం దీనిలో కనిపిస్తుంది. తమ పిల్లలలోని ఉత్తమతను బయటకు తీసుకురావడానికి అదనపు కృషి చేసే తల్లులకు ఈ టీవీసీ ఒక నివాళి అని ఈ ఆవిష్కరణ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ తెలిపారు.

సూపర్ సిక్స్ అమలు చేయని చంద్రబాబు, పవన్

విశాలాంధ్ర-పుత్తూరు: ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రకటించిన విధంగా సూపర్ సిక్స్ ని అమలు చేయకపోవడం సిగ్గుచేటని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి నూక తోటి రాజేష్ ఉమ్మడి జిల్లా క్రియాశీల కార్యదర్శి రాకేష్ కిరణ్ అన్నారు. శుక్రవారం వైయస్సార్ సర్కిల్ వద్ద విలేకర్ సమావేశంలో వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దీపం పథకం యువగలం పథకాలు ఏడాది పూర్తయిన అమలు చేయకపోవడం దారుణం అన్నారు ఇందులో దీపం పథకం పెన్షన్ పథకం మినహా మిగిలినవి అమలు చేయకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహావేశాలతో ఉన్నారు అని తెలిపారు. అలాగే గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ ని టెక్నికల్ తొలగించడం వారి జీవనోపాధిపై దెబ్బతీసినట్లేనని చెప్పారు. గతంలో ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందజేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదని తెలిపారు. నేటి కూటమి ప్రభుత్వం ఇంటి వద్దకే సరుకుల పంపిణీ నిలిపివేయడం పేదలను ఇబ్బంది పెట్టడమేనని చెప్పారు. అలాగే వాలంటీర్లు మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందిని తీసివేయడం మంచిది కాదన్నారు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎట్టి పరిస్థితుల్లో కరెంట్ చార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు చార్జీలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి అన్నదొరై మండల పార్టీ కన్వీనర్ సొరకాయలు ఉపాధ్యక్షులు అశోక్ ఎంపీపీ దివాకర్ ఎంపిటిసి లు రవి శంకర్ టోప్పి దొరై మండల కార్యదర్శి మంజునాథ్ బాబు వర్మ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదం - మతోన్మాదం నశించాలి.. దేశ సమైక్యత వర్ధిల్లాలి

విశాలాంధ్ర-రేణిగుంట: ఉగ్రవాదం - మతోన్మాదం నశించాలని మతసామరస్యం - దేశ సమైక్యత వర్ధిల్లాలని రేణిగుంటలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఇస్మాయిల్ మసీదు నుండి బస్టాండ్ గాంధీ విగ్రహం వరకు హిందూ, ముస్లింలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఫీ ఉల్లా మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం మత సామరస్యం కోసం హిందూ ముస్లిం క్రైస్తవ ఐక్యత కోసం పనిచేస్తున్నది కమ్యూనిస్టులేనని అన్నారు. మన దేశంలో ఉగ్రవాదం మతోన్మాదం చాలా ప్రమాదకరమని హిందూ ముస్లిం ప్రజలు కలిసి ఎదుర్కోవాలని అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ, కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోవడం బాధాకరమని అందులో చనిపోయిన వారిలో అన్ని మతాలకు చెందిన వారు ఉన్నారని అక్కడ గాయపడిన హిందువులను కాపాడింది కూడా ముస్లిం సోదరులేనని బాధితులు చెప్పిన మాటను గుర్తు చేశారు. పాకిస్తాన్ ఏజెంట్లు అని ఉగ్రవాదులను అంతం చేయడానికి 'సింధూర్ ఆపరేషన్' ద్వారా మన దేశ సైనికులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా యుద్ధం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటరమణ, హరినాథ్, సెల్వరాజ్, ఈశ్వరమ్మ, సహజ, యోగేష్, ఇస్మాయిల్, సాదిక్ భాషా, షేక్ బాషా, షాజహాన్, ఖాదర్ బాషా, డ్రైవర్ వల్లి, కరిముల్లా, మర్జాన్, రఫీ ఉల్లా, మైనా, అలీ, ఇఫ్తికార్ అబ్దుల్లా, నజీర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమర్‌ను కలసిన డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని చిత్తూరు జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. డిసిసిబి చైర్మన్‌గా నియమితులు కావడంతో ఆయన సీఎమ్ సి.శంకర్ బాబుతో కలసి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో అమరనాథ రెడ్డిని కలసి ధన్యవాదాలు తెలియజేస్తూ పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది గంగిరెడ్డి, యువశేఖర్, హరిప్రసాద్, టీడీపీ పార్లమెంటరి యువత సెక్రటరీ డిల్లిబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు డీలర్ల సన్మానం

పలమనేరు పట్టణ రేషన్ డీలర్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కలసి సన్మానించారు. ఎండియు, (మొబైల్ డిస్పెన్సరి యూనిట్) వాహనాలను తొలగించి రేషన్ సరుకుల పంపిణిని డీలర్లు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యేను కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం డీలర్లపై నమ్మకానికి అనుగుణంగా పారదర్శకంగా నిత్యావసరల పంపిణి చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు నరేంద్ర కుమార్, ముని కృష్ణయ్య, సనాఉల్లా, జుబేర్, జిలాని, రాజేష్ తదితరులున్నారు.

నేడు పింఛన్లు పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర – చిత్తూరు: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ శనివారం ఉదయం6.30 గంటల నుంచి లబ్ధి దారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని,అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు ఈ పంపిణీని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.జూన్ నెలకు సంబంధించి 2,63,776 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు రూ.112.73 కోట్ల పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. గత నెల ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ ఏ కారణం చేతనైనా జరగని పింఛనుదారులకు జూన్ 02 వ తేదీ మ.2. గం.ల నుండి సా. 5 గం.ల వరకు గ్రామ వార్డు సచివాలయంలో సంబంధిత సచివాలయ సిబ్బంది వీరికి పించను మొత్తాన్ని తప్పనిసరిగా పంపిణి చేయాలని తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్ర నాథ్, ఇంచార్జ్ సూపరింటెం డెంట్ ప్రసాద్, వి.ఐ. రాము అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధి కారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అమ్మవారి సేవలో ఆనం

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్, విఐ. రాము అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బంగారు తిరుచ్చిపై అలిమేలుమంగమ్మ

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహిం చారు. మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవర్లను వేంచేపుగా ఉద్యాన వనానికి తీసుకెళ్లి అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని శోభాయ మానంగా అలంకరించి తిరుచ్చి పై తిరువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, పేష్కార్ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్‌నాయుడు,చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ యోగ కార్యక్రమంలో పాల్గొనాలి

సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగ చేయాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర – చిత్తూరు : ప్రతి ఒక్కరు యోగ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సవాలలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రీ మెగా యోగ కార్యక్రమం శుక్రవారం ఉదయం చిత్తూరులోని పోలీసు శిక్షణ మైదానం నందు 4 వేల మందితో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా అటవీ శాఖ అధికారిణి భరణి,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సుధారాణి ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు. యోగ కార్యక్రమం అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో 4 వేల మంది యోగాసనాలు చేయడం జరిగిందని తెలిపారు. సమయం ఉన్నపుడు ప్రతి ఒక్కరు యోగ చేయడంవల్ల ఎలాంటి మెడికల్ ఖర్చులు ఉండవని తెలిపారు. మే 21 నుండి జూన్ 21 వరకు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారని,జిల్లాలో ఆరు యోగ కార్యక్రమాలు నిర్వయించాలని ప్రభుత్వం ఆదేశించిందని, అందులో భాగంగా జిల్లా లో ఇప్పటికే రెండు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పెనుమూరు మండలం,పులిగుండు,చౌడేపల్లి మండలం,బోయకొండ, కుప్పం నియోజకవర్గం లో ననియాల, కంగుంది పోర్టు నందు యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జూన్ ఒకటి నుండి జిల్లా వ్యాప్తంగా జిల్లాలో 500 మందికి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇప్పించడం జరిగిందని వీరి ద్వారా జిల్లాలో 6 వేల మందికి శిక్షణ ఇప్పించి జూన్ ఒకటి నుండి జూన్ 20 వరకు ప్రతి మండలంలోనూ గ్రామంలోనూ యోగా గురించి పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. యోగ గురించి పూర్తి అవగాహన చేసుకొని యోగ ప్రాణాయామం చేయడం వల్ల ప్రశాంతత, ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా, శ్వాస పెరుగుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ.కె.మోహన్ కుమార్,ఆర్డీ ఓ. భవాని, జడ్పీ సి ఈ ఓ.రవి కుమార్ నాయుడు, సిపి ఓ.సాంబశివ రెడ్డి, ఉద్యాన శాఖ డిడి. మధుసూదన్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి గౌరి, జిల్లా అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి, మెప్మా పి.డి.రాధమ్మ, డ్వామా ఏపిడి మల్లి ఖార్జున, డియల్‌డి ఓ.రవి కుమార్, స్త్రీ శు సంక్షేమ శాఖ పిడి.వెంకటేశ్వరి ,దేవాదాయశాఖ సహాయం కమిషనర్ చిట్టెమ్మ, యోగ గురువు శ్రీనివాసులు నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బాల కార్మికుల కోసం ప్రత్యేక డ్రైవ్

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర –తిరుపతి కలెక్టరేట్ : బాల కార్మికులను గుర్తించి బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ, విద్యా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ విద్యాశాఖ, తదితర శాఖలతో, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో బాల కార్మికుల గుర్తింపునకు తీసుకోవలసిన చర్యలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహణ, వారి రిహాబిలిటేషన్ అంశాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1 నుండి 30వ తేదీ వరకు బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ లను నిర్వహించాలని ఆదేశించారని ఆ మేరకు కార్మికశాఖ, విద్యా శాఖ, అధికారుల టాస్క్ ఫోర్స్ బృందం తిరుపతి జిల్లాలో బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ అనేది సమాజంలో ఒక సామాజిక సమస్య అని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు కార్మిక శాఖ, విద్యాశాఖ, ఎస్ఎస్ఎ, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆటోనగర్, ఇటుకల బట్టీలు, దుకాణాలు, హోటల్ లలో తదితర ప్రాంతాలలో బాల కార్మికులను స్పెషల్ స్క్వాడ్ లు తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, సదరు పిల్లలను విద్యాశాఖ ద్వారా వారి విద్యా స్థాయిని బట్టి సంబంధిత పాఠశాలల్లో, అవసరైన వారికి బ్రిడ్జి ఎడ్యుకేషన్ అందిస్తూ వారికి వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. బాల కార్మిక నిషేధ చట్టం గోడపత్రికలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఉప కార్మిక కమిషనర్ ఓంకార రావు, సహాయ కమిషనర్ చిన్నలాలప్ప, డీఎస్పీ శ్రీలత, డిఎం హెచ్ఓ బాలాజీ నాయక్, డిఈఓ కుమార్, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారిని వసంత బాయి, సహాయ కార్మిక అధికారులు, ప్రగతి ఎన్జీవోప్రతినిధులు,పలువురుస్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర – తిరుచానూరు : స్థానిక తిరుచానూరు శిల్పారామంలో శుక్రవారం (30.05.2025) సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురు ఆర్. కార్తిక్ నాయక్, అక్షర వేదిస ట్యూషన్ సెంటర్,నారాయణ పురం, తిరుపతి వారి చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గణనాయకాయ అంటూ సాగే ఈ పాటతో మొదలై నటాషా కౌర్యం, వాతాపి గణపతిం, పుష్పాంజలి, మేరే ఢోల్నా, నమః నమో నమః శివాయ, భద్ర శైల రాజమందిర, భువనలోకమున తదితర పాటలకు కళాకారులు జీవన, ప్రియాంక, హేమస్విత, మోక్షిక, రోషిత, శనన్య, వేద ప్రసన్న, పర్షిత, రుదీర, వర్షిణి, తన్వి, భానుశ్రీ, తదితరులు నృత్యం చేసి ఆకట్టుకు న్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు.కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం సుధాకర్ పర్యవేక్షించారు. అనంతరం కళాకారులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

కార్యక్రమంలో నృత్య శిక్షకుడు శ్రీ కార్తిక్ నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.